# ఆదిలాబాద్ వార్త

ఆదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

గురువారం 11, మే 2023 8 పేజీలు


## ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :* ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేసే ఉచిత ప్రసవాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. బుధవారం రోజు జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో జిల్లా వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

2 లో..

## సంక్షోభంలో మామిడి రైతులు,



వివరాలు 2 లో..

- అకాల వర్షాలకు మంగు వచ్చిన మామిడికాయలు
- గిట్టుబాటు ధర లభించని వైనం నష్టపోయిన మామిడి రైతులు
- పరిహారం చెల్లించాలని డిమాండ్

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

ప్రతి ఏటా మామిడి రైతులు ఏదో ఒక కారణంగా తీవ్రంగా నష్ట పోతు న్నారు. మామిడి తోటల సాగు వద్దనుకుంటూనే మరోవైపు భగవంతుడిపై భారం వేసి కాలం కలిసి రాక పోతుందా అనే ఆశతో ముంద డుగు వేస్తు న్నారు.

## పదో తరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా ప్రథమస్థానం



2 లో..

- 99 శాతంతో సత్తా చాటిన జిల్లా విద్యార్థులు
- హర్షం వ్యక్తం చేసిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- అధికారులు, విద్యార్థులు,
- ఉపాధ్యాయులను అభినందించిన మంత్రి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :* పదవ తరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా విద్యార్థులు తిరుగులేని ప్రతిభను కన బరిచారు. ఉత్తీర్ణతలో రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానం దక్కించుకున్నది. ఎస్ఎస్‌సీ ఫలితాల్లో ఏకంగా నంబర్‌వన్‌గా నిలవడంతో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందిని, విద్యార్థులను మంత్రి అభినందించారు. ఇదే ఉత్సాహంతో పనిచేసి మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.

## జి.ఓ.నం.76 క్రింద భూముల క్రమబద్ధికరణ కొరకు దరఖాస్తు గడువు పొడిగింపు

### --జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



2 లో..

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

సింగరేణి సంస్థ భూములలో నివాసం ఏర్పర్చుకొని జీవిస్తున్న వారికి యాజమాన్య హక్కు కల్పించేందుకు ప్రభుత్వం జారీ చేసి జి.వో.నం.76 క్రింద భూముల క్రమబద్దికరణకు దరఖాస్తు గడువును జూన్ 30వ తేదీ వరకు పొడగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి. మధుసూదన్ నాయక్, మంచిర్యాల బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు దాసరి వేణు, శ్యామల దేవితో కలిసి బెల్లంపల్లి, మందమర్రి, నస్పూర్ మండలాల తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## పిల్లల కొరకు 2వ విడత టీచ్ ఆసిఫాబాద్

2 లో..



టీచ్ ఆసిఫాబాద్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :* వేసవి సెలవుల కారణంగా ఇంటి వద్దనే ఉంటే పిల్లల కొరకు 2వ విడత బీచ్ ఆసిఫాబాద్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారులతో కలిసి పిరమిల్ ఫౌండేషన్ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు.

## మినీ స్టేడియం కొరకు నిధులు కేటాయించండి



2 లో..

# సంక్షోభంలో మామిడి రైతులు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

**మొదటిపేజి తరువాయి :** ప్రతి ఏటా మామిడి రైతులు ఏదో ఒక కారణంగా తీవ్రంగా నష్ట పోతున్నారు. మామిడి తోటల సాగు వద్దను కుంటూనే మరోవైపు భగవంతుడిపై భారం వేసి కాలం కలిసి రాకపోతుందా అనే ఆశతో ముందడుగు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అకాల వర్షాలు, ఈదురుగాలులు మామిడి రైతులను అగాధంలోకి నెట్టివేస్తున్నాయి. ఏమి చేయాలో అర్థం కాక లబోదిబోమంటున్నారు. ఏప్రిల్ నెలాఖరు నుండి ప్రతి రోజు ఎక్కడో ఒక చోట ఈదురుగాలులు వీచడం, అకాల వర్షాలు కురవడం మామిడి రైతులు సంక్షోభంలో కూరుకుపోయారు. అప్పుల బారిన పడ్డారు. ప్రధానంగా కౌలు రైతుల పరిస్థితి ఆగమ్యగోచరం, వర్ణనాతీతం. పగబట్టినట్లుగా ఈదురుగాలులు, అకాల వర్షాలు కురవడం మామిడి రైతులను కుదేలు చేశాయి. ఈదురుగాలులకు మామిడి కాయలు నేలరాలగా అకాల వర్షాలకు మామిడి కాయలకు మంగు వచ్చింది. దీంతో మార్కెట్‌లో గిట్టుబాటు ధర లభించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టించి మామిడి తోటలు సాగు చేయగా ఎకరానికి 3-4 టన్నులు మామిడి దిగుబడి వచ్చింది. దిగుబడి ఆశాజనకంగా ఉందని సంతోష పడిన రైతులకు అకాల వర్షాలు, ఈదురుగాలులు నిరాశను మిగిలా ్చయి. ఒక వైపు మామిడి కాయలు నేలరాలి దెబ్బతినగా మరో వైపు మంగు రావడంతో మార్కెట్‌లో ధర పడిపోయింది. దీంతో పెట్టిన పెట్టుబడి కూడా పూడే పరిస్థితి లేకుండా పోయిందని మామిడి రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. టన్ను మామిడి కాయల ధర మార్కెట్‌లో రూ. 20 - 25 వేలు మాత్రమే పలుకుతుంది. అకాల వర్షాలకు ముందు టన్ను మామిడి కాయల ధర రూ. 40 వేలు పలికింది. కొందరు రైతులు మార్కెట్‌లో అమ్మారు. అకస్మాత్తుగా సంభవించిన అకాల వర్షాలు, ఈదురుగాలులకు ఒక్కసారిగా ధర పడిపోవడంతో రైతులు విలపిస్తున్నారు. పెట్టిన పెట్టుబడి పూడక అప్పుల పాలయ్యామంటున్నారు. ఎకరానికి ఈ ఏడాది మామిడి రైతులు రూ. 20-30 వేలు పెట్టుబడి పెట్టి సాగు చేశారు. డిసెంబర్, జనవరిలో పూత వచ్చింది. ఫిబ్రవరి, మార్చిలో మామిడి దిగుబడి రావాల్సి ఉంది. ఈ క్రమంలో వాతావరణంలో మార్పు ఫలితంగా మామిడి తోటలకు తెగుళ్లు, పురుగు సోకంది. వాటి నివారణకు ఒక్కొక్క రైతు ఐదు నుండి ఆరుసార్లు మందులను పిచికారీ చేశారు. మామిడి కాయలను నిలిపేందుకు నానా అవస్థలు పడ్డారు. అదనపు పెట్టుబడి కూడా పెట్టారు. అయినప్పటికీ అకాల వర్షాలు, ఈదురుగాలులు రైతులను నట్టేట ముంచాయి. నష్టాల వైపు మళ్లించాయి. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో తీవ్రంగా మంచు కురవడంతో సదరు వాతావరణ పరిస్థితులు మామిడి తోటల రైతులను నషా ్టల బాట వైపు మళ్లించాయి. ఇదిలా ఉండగా కౌలు రైతులు మరింత తీవ్రంగా నష్టపోయారు. గత సంవత్సరం ఎకరానికి రూ. 40 వేల వరకు కౌలు ఉంది. ఈ ఏడాది మామిడి చెట్ల వయస్సు ప్రకారం రూ. 60 వేల వరకు కౌలు పెంచారు. లాభాలు గడించవచ్చని ఆశించిన కౌలు రైతులకు నిరాశే మిగిలింది. వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వర్షాలకు, ఈదురుగాలులకు మామిడి కాయలు నేలరాలి మంగు రావడంతో గిట్టుబాటు ధర లభించకపోవడంతో నష్టపోయారు. ఎక్కువగా రైతులు హైద్రాబాద్ మార్కెట్‌కు మామిడ కాయలను తరలిస్తుంటారు. ఈసారి మాత్రం గిట్టుబాటు ధర లభించకపోవడంతో ఉన్న రేటుకే అము ్మకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మామిడి రైతులకు ప్రభుత్వం భీమా సౌకర్యం కూడా కల్పించింది. పంట నష్టం జరిగినప్పుడు పరిహారం మంజూరు కాకపోవడంతో రైతులు భీమా కూడా చేసేందుకు ముందుకు రావడం లేదు. బీమా సౌకర్యం రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించే నాధుడే కరువయ్యారు. భీమా కట్టిన వారికి నష్టపరిహారం రాకపోవడంతో ప్రయోజనం లేకుండా పోతుంది. మామిడి తోటల సాగుపై రోజు రోజుకు రైతుల ఆశలు సన్నగిల్లుతున్నాయి. ప్రత్యామ్నాయ మార్గాలపై మామిడి రైతులు దృష్టిసారిస్తున్నారు. మామిడి తోటలను నరికివేసి వరి, మెట్ట పంటల సాగుకు సమాయాత్తం అవుతున్నారు. ప్రతి ఏటా మామిడి తోటల సాగు విస్తీర్ణం తగ్గుతుంది. అకాల వర్షాలు, ఈదురుగాలులకు మామిడి రైతులు నష్టపోయినందున ఎకరానికి రూ. 50 వేలు నష్టపరిహారం చెల్లించాలని పలువురు రైతులు కోరుతున్నారు. కౌలు రైతులకు కూడా నష్టపరిహారం అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. భీమా సౌకర్యంపై అవగాహన కల్పించి రైతులకు నష్టపరిహారం వచ్చేలా చర్యలు తీసుకోవాలని పలువురు పండ్ల తోటల రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

# జి.ఓ.నం.76 క్రింద భూముల క్రమబద్ధికరణ కొరకు దరఖాస్తు గడువు పొడిగింపు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :**సింగరేణి సంస్థ భూములలో నివాసం ఏర్పర్చుకొని జీవిస్తున్న వారికి యాజమాన్య హక్కు కల్పించేందుకు ప్రభుత్వం జారీ చేసి జి.వో.నం.76 క్రింద భూముల క్రమబద్ధికరణకు దరఖాస్తూ గడువును జూన్ 30వ తేదీ వరకు పొడగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి. మధుసూదన్ నాయక్, మంచిర్యాల బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు దాసరి వేణు, శ్యామల దేవితో కలిసి బెల్లంపల్లి, మందమర్రి, నస్పూర్ మండలాల తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జి.వో.నం 76 క్రింద భూముల క్రమబద్ధికరణ కొరకు ఇప్పటి వరకు 10 వేల 890 దరఖాస్తులు రాగా 9వేల 400 మంది ప్రభుత్వ నిబంధనల మేరకు రుసుము చెల్లించారని, ప్రభుత్వం అందించిన గడువు పొడిగింపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆయ ప్రాంతాలలోని పురపాలక సంఘాల కమిషనర్లు, వార్డుల కౌన్సిలర్లు తమ పరిధిలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గతంలో సరైన ఆధారాలు లేక దరఖాస్తు చేసుకోలేక పోయిన వారు, దరఖస్తులు తిరస్కరణకు గురైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జి.వో. నిబంధనల ప్రకారం స్థలంలో నిర్మాణం చేసుకుని నివాసం ఉంటున్నట్లు ఆధారం చూపించాల్సి ఉంటుందని, ఇంటి పన్ను, ఇంటి నంబర్ రశీదులు, నల్లా పన్ను, విద్యుత్ బిల్లు లాంటివి ఆధారాల క్రింద దాఖాలు చేయాలని, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు లాంటివి దరఖాస్తుతో పాటు జత చేయాలని తెలిపారు. జి.వో.నం 59 క్రింద అభ్యంతరం లేని ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధికరణకు గడువును పొడిగించడం జరిగిందని, ఆక్రమిత అసైన్డ్, అభ్యంరతం లేని ఇతర ప్రభుత్వ స్థలాలు, అర్బన్ సీలింగ్ భూములను నిబంధనల మేరకు హక్కులు బదలాయింపు కొరకు దరఖాస్తు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి, నస్పూర్ మండలాల తహసిల్దార్ శ్రీనివాస్, జ్యోతి, బెల్లంపల్లి మండల ఉపతహసిల్దార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మినీ స్టేడియం కొరకు
# నిధులు కేటాయించండి

- మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు ఎమ్మెల్యే వినతి

ముధోల్, ప్రభాతవార్త :



అధికారులు స్వచ్ఛభారత్ మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకుని గ్రామాల్లో పారిశుధ్య ముధోల్ నియోజకవర్గంలో మినీ స్టేడియం నిర్మాణం కొరకు నిధులు కేటాయించాలని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను బుధవారం రోజు ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి మినీ స్టేడియం నిర్మాణానికి త్వరలోనే నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యేకు హామీనిచ్చారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావును సైతం ఎమ్మెల్యే కలిసి నియోజకవర్గంలో నిలిచిపోయిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకం డి28 కెనాల్ పనుల టెండర్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఎమ్మెల్యే వెంట పీఏసీఎస్ మాజీ చైర్మెన్ సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆరిఫుద్దీన్, బీఆర్ఎస్ నాయకులు జై భీమ్, తదితరులు ఉన్నారు.

# సిపిఆర్‌పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

- సింగరేణి ఆర్జీ I జిఎం చింతల శ్రీనివాస్

గోదావరిఖని, ప్రభాతవార్త.

సిపిఆర్‌పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ సూచి ంచారు. జిఎం ఆదేశాలతో ఆర్జీ 1 ఏరియా లోని అన్ని గనులు, డిపార్ట్ మెంట్‌లపై సేఫ్టీ జిఎం ఆధ్వర్యంలో సిపిఆర్‌పై ఉద్యోగులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఓసిపి 5 ఉద్యోగులకు సిపిఆర్‌పై రెస్క్యూ సిబ్బంది అవగాహన కల్పించారు. గుండె పోటు వచ్చిన వారిని సిపిఆర్ ద్వారా వారికి పునఃజీవనం కల్పించటం జరుగుతుందని, ఇది తెలియక చాలా ఎస్.సదయ్య, అడిషనల్ మెనేజర్ జి.రాములు, సంక్షేమాధికారి ముహమ్మద్ ఫెరోజ్ తదితరులున్నారు.

## పదో తరగతి ఫలితాల్లో నిర్మల్
# జిల్లా ప్రథమస్థానం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

**మొదటిపేజి తరువాయి :** పదవ తరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా విద్యార్థులు తిరుగులేని ప్రతిభను కనబరిచారు. ఉత్తీర్ణతలో రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానం దక్కించుకున్నది. ఎస్ఎస్‌సీ ఫలితాల్లో ఏకంగా నంబర్‌వన్‌గా నిలవడంతో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందిని, విద్యార్థులను మంత్రి అభినందించారు. ఇదే ఉత్సాహంతో పనిచేసి మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించాలి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



**మొదటిపేజి తరువాయి :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేసే ఉచిత ప్రసవాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. బుధవారం రోజు జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో జిల్లా వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో గత 4 నెలల నుంచి జరిగిన ప్రసవాల గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు చాలా తక్కువగా జరుగుతున్నాయని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలలో కూడా ప్రభుత్వ ఆసుపత్రులలో చేసే ఉచిత ప్రసవాలపై అవగాహన కల్పించేలా వివిధ కార్యక్రమాలు చేపట్టాలని, అంతేకాకుండా వీలైనంత వరకు సాధారణ ప్రసవాలపైన ఎక్కువ దృష్టి సారించాలని జిల్లా వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల కొరకు 2వ విడత
# టీచ్ ఆసిఫాబాద్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :

**మొదటిపేజి తరువాయి :** వేసవి సెలవుల కారణంగా ఇంటి వద్దనే ఉంటే పిల్లల కొరకు 2వ విడత బీచ్ ఆసిఫాబాద్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారులతో కలిసి పిరమిల్ ఫౌండేషన్ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిరమిడ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మారుమూల గిరిజన గ్రామాల్లో 3 నుండి 16 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలు సై తరగతులకు వెళ్లే క్రమంలో వేసవి సెలవుల దృష్ట్యా, పిల్లలను దాగి ఉన్న సృజనాత్మకత, మౌళికభాష, గణిత సామర్థ్యాలను వెలికి తీసేందుకు టీచ్ ఆసిఫాబాద్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. నెల రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహించే సమయంలో గ్రామ పటేల్, దేవరి, కటోడ, గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు అంగన్‌వాడీ టీచర్లు పిల్లలతో విధిగా హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిరమిన్ ఫౌండేషన్ ప్రతినిధి సాయినాథ్, ప్రోగ్రాం మేనేజర్, ఉపాధి కల్పన అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కరించే వరకు తగ్గేదే లేదంటున్న పంచాయతీ సెక్రటరీలు

నిర్మల్ ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె బుధవారం 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు పలు సంఘాల నాయకులు మద్దతు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మంగళవారం రోజు సాయంత్రం 5 గంటల వకు అందరూ విధులకు హాజరు కావాలని డెడ్‌లైన్ ఇవ్వడంతో వారు సమ్మెను విరమించకుండా పంచాయతీ సెక్రటరీలు పట్టుబట్టి సమ్మెలోనే భీష్మించుకు కూర్చున్నారు. సమస్యలు పరిష్కరించే వరకు తగ్గేదే లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం వారిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌తో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా అకుంఠిత దీక్షతో అందరూ ఏకమై మూకుమ్మడిగా సమ్మెను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం ఇటువంటి బెదిరింపు చర్యలకు గురిచేసినా తమ సమస్యలు పరిష్కారం కానంత వరకు ఇక్కడి నుంచి వెళ్లేదే లేదన్నారు. తమను ఇప్పుడైనా రెగ్యులరైజేషన్ జీవో ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన జీవో వచ్చేంత వరకు సమ్మెను విరమించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, ప్రవీణ్, రవి వర్మ, సుధాకర్, నరేష్, వెంకటేష్, శ్రీనివాస్, సంధ్యారాణి, భాగ్యలక్ష్మి, రాణి, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్లాట్‌ఫామ్‌లు మార్చబడినవి

**- ఆర్టీసీ డిఎం సాయన్న**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్న ప్లాట్‌ఫామ్‌లను ఈనెల 12వ తేది శుక్రవారం మార్చబడునని ఆర్టీసీ డిఎం సాయన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సుల ట్రాఫిక్ జామ్ దృష్ట్యా ప్రయాణీకుల సౌకర్యార్థం ఆదిలాబాద్, నాగపూర్‌ల ప్లాట్‌ఫామ్ 1 నుంచి 8వ నంబర్ ప్లాట్‌ఫామ్‌కు మార్చబడుతుందని తెలిపారు. అలాగే ప్రస్తుతం 8వ నంబర్ ప్లాట్‌ఫామ్ ఉన్న ఖానాపూర్, మెట్‌పల్లి, కోరుట్ల, జగిత్యాల, రాయకల్, కాగజ్‌నగర్, మంచిర్యాలను 1వ ప్లాట్‌ఫామ్‌కు మార్చబడు తుందన్నారు. 2వ నంబర్‌పై ఉన్న నేరడిగొండ, ఇచ్చోడ, ఆదిలాబాద్ ఆర్డినరి 7వ నంబర్ ప్లాట్‌ఫామ్‌పైకి మార్చబడు తుందన్నారు. అలాగే 3వ నంబర్‌పై ఉన్న ఆర్డినరి ఆదిలాబాద్, గుడిహత్నూర్, 6వ నంబర్‌కు మార్చబడుతుందని, 4వ నంబర్‌పై ఉన్నబోథ్, సొనాల, కిన్వట్, 5వ నంబర్‌కు కు మార్చబడుతుందని, 5వ నంబర్‌పై ఉన్న బాబాపూర్, కంజర్, పరిమండల్ 4వ నంబర్‌కు మార్చబడిందన్నారు. 6వ నంబర్‌పై ఉన్న పార్‌పెల్లి, మునిపెల్లి, చింతలచాంద, లక్ష్మణచాంద, గుమిద్యాల, కొరిటికల్, కమల్‌కోట్ 3వ నంబర్‌కు మార్చబడిందని, అలాగే 7వ నంబర్‌పై ఉన్న ఖానాపూర్, సోమవార్‌పేట్, మద్దివడగ, గంగాపూర్ 2వ నంబర్‌కు మార్చబడిందని, ప్రయాణీకులు ఈ మార్పును గమనించి, ఆర్టీసీకి సహకరించాలని, ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని డిపో మేనేజర్ ఎన్.సాయన్న కోరారు.

# పది తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోనే నిర్మల్ జిల్లా మొదటిస్థానం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :





పదో తరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా రాష్ట్రంలోనే మొదటిస్థానంలో ఉందని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి కార్యాలయంలో అధికారులతో కలిసి కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. మొత్తం 9071 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, అందులో 8980 మంది ఉత్తీర్ణత సాధించారని, 10 జీపీఏ సాధించిన విద్యార్థులు 267 మంది, 185 పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించి జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. గత సంవత్సరం రెండవ స్థానంలో ఉండగా, పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రత్యేక తరగతుల నిర్వహణ, స్టడీ మెటీరియల్ తయారుచేసి విద్యార్థులకు అందించడం, ప్రణాళిక పరంగా ఉపాధ్యాయుల బోధన వలన సంచలన ఫలితాలను పొందామని అన్నారు. పదవ తరగతి పరీక్షలలో ఫలితాల సాధనలో కృషిచేసిన ప్రధానోపాధ్యాయులు, బోధన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. మార్చి 2023లో

# తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

**- పెద్దపల్లి ఇంచార్జి రావుల రాంనాథ్**

సారంగాపూర్, ప్రభాతవార్త :



సారంగాపూర్ మండలం రాంసింగ్ తాండలో జరిగిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ పాలనపట్ల ప్రజలు విసుగెత్తి పోయారని, ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనపై అన్నివర్గాల ప్రజలు వ్యతిరేకత చూపిస్తున్నారని అన్నారు. తెలం గాణలో బీజేపీని ప్రజలు ఆదరిస్తు న్నారని, తొమ్మిది సంవత్సరాల టీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా కేవలం ప్రజలను పక్కదారి పట్టిస్తూ అనేక హామీలు ఇస్తూ నెరవేర్చకుండా తుంగలో తొక్కడం జరుగుతుం దన్నారు. మండలంలో పోడు భూముల సమస్య ఇప్పటికి పరిష్కారం కాకుండా ఏ ఒక్క గిరిజనులకు పట్టాలు ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి, దళితబంధు లాంటి పథకాలు కేవలం మాటలకే పరిమిత మయ్యాయని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికి అందుతాయన్నారు. గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ స్థానికంగా ప్రచారం చేసి రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయ పథంలో ముందుకు సాగుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు మండల ఇంచార్జి రాచకొండ సాగర్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తేజు నాయక్, రచ్చ మల్లేష్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు జాదవ్ వినోద్, బీజేపీ కార్యవర్గ సభ్యులు ఉమేష్ రాథోడ్, బీజేవైఎం నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ వార్త



# పల్లె పల్లెకు బీజేపీ.. గడప గడపకు మోహన్‌రావు పటేల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



తానూర్ మండలం మసల్గా గ్రామంలో బీజేపీ పార్టీ జెండా ఆవిష్కరించిన అనంతరం గడప గడపకు కార్యక్రమంలోపాటిల్‌కు ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలుకుతున్నారు. తమ బాధలను కష్టాలను బోస్లే మోహన్‌రావు పటేల్‌కు విన్నవిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తీసుకోవడం జరుగుతుందని, సమస్యలకు భరోసా నిస్తూ బీజేపీ అధికారంలోకి రాగానే ఉచిత విద్య, వైద్యం అందిస్తామని హామీనివ్వడం జరిగింది.

## ఉపాధి పనులను పరిశీలించిన ఎంపిడివో

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండలంలోని మచ్కల్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులను బుధవారం ఎంపిడివో సురేష్‌బాబు పరిశీలించారు. అదేవిధంగా రాంటెక్ గ్రామంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. ప్రతీ ఒక్కరూ సమగ్ర కంటి పరీక్షలను చేసుకోవాలని సూచించారు. ఉపాధి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఉపాధి పనులు, కంటి వెలుగు కేంద్రాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. ఉపాధి కూలీలకు పని కల్పించాలని తెలిపారు. పని జరిగేచోట కూలీలు ఇబ్బందులు లేకుండా చూడాలని, ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శిరీష, టెక్నికల్ అసిస్టెంట్లు వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## రువ్విలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండలంలోని రువ్వి గ్రామంలో బుధవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన వరిధాన్యాన్ని విక్రయించుకోవడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు వెల్లడించారు. రైతులు సైతం దళారుల బారినపడకుండా కొనుగోలు కేంద్రంలోనే వరిధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు లక్ష్మి నారాయణ, మాజీ జడ్పిటిసి మంత్రివార్ గంగాధర్, బీఆర్ఎస్ నాయకుడు గౌతమ్, పీఏసీఎస్ సీఈవో సాయిరెడ్డి, ఏసిఈఓ నాగేశ్వర్‌రావు, ఏడిసిసి బ్యాంక్ మేనేజర్ రిచా రాణి, నాయకులు కిష్టయ్య, గ్రామస్థులు రంగారావు, బాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష ఫలితాలలో లక్షెట్టిపేట కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



లక్షెట్టిపేట, ప్రభాతవార్త

బుధవారం వెలువడిన 2023 పదవ తరగతి పరీక్ష ఫలితాలలో లక్షెట్టిపేట కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురువేశారు. వడ్డేపల్లి విష్ణు తేజ 10 జీపిఏ సాధించగా ఈదుల భవాని 9.8 జీపిఏ , పెండ్యాల సాకేత్ రామ్9.7 జీపిఏ, రాపల్లి సలోని 9.7, సాధించారు. 9జీపిఏ పైగా, 18 విద్యార్థులు, 8జీపిఏ పైగా 30 మంది విద్యార్థులు, 7జీపిఏకి పైగా 20 మంది విద్యార్థులు సాధించారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులని పాఠ శాల గౌరవ అధ్యక్షులు రమేష్ చంద్ జైన్, పాఠశాల ప్రిన్సిపాల్ చిందం చంద్రశేఖర్, డైరెక్టర్ ఎంబడి రమేష్, పెట్టెం తిరుపతి, ఉపాధ్యానియిని, ఉపాధ్యాయులు అభినందించారు.

# పదవతరగతి ఫలితాల్లో బెల్లంపల్లి సిఓఈ విద్యార్థుల విజయం

బెల్లంపల్లి, ప్రభాతవార్త



పదవ తరగతి ఫలితాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఈఫ్ ఎక్స్ లెన్సీ (సీఒఈ) బెల్లంపల్లి విద్యార్థుల హవా కొనసాగింది. బుధవారం ఎస్ఎస్సి బోర్డు ప్రకటించిన ఫలితాల్లో బెల్లంపల్లి బాలుర గురుకులం నుండి 72 మంది పరీక్షకు హాజరుకాగా 72 మంది ఉత్తీర్ణులై 100శాతం ఫలితాలలో ముందంజలో ఉన్నారు. వీరిలో కొండగొర్ల సిద్దార్థ 10జిపిఏ సాధించిగా నీలాల అభిరాం, గోమాస యశ్వంత్‌లు 9.8 జిపిఏ సాధించారు. అదేవిధంగా ఐదుగురు విద్యార్థులు 9.7 జిపిఏ సాధించడమేకాక 29 మంది విద్యార్థులు 9జిపిఏ ఆపైన సాధించడం విశేషం. గత నాలుగు సంవత్సరాలుగా వరుసగా 100శాతం ఫలితాలతో ఫలితాలు ఏవైనా తయకు తిరుగులేదని నిరూపించారు. తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల ప్రిన్సిపాల్ ఐనాల సైదులు సంతోషం వ్యక్తం చేశారు. అద్భుతమైన విజయాలతో గురుకులాల్లోనే ఆదర్శవంతంగా నిలవడం పట్ల ఆదిలాబాద్ సంక్షేమ గురుకులాల ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా 10సిపిఏ సాధించిన కొండగొర్ల సిద్దార్థను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్‌తో కలిసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కోట రాజ్ కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు వరమని ప్రమోద్ కుమార్, ఆకెనపల్లి రాజేషన, గాజుల రాజేందర్, కామెర ప్రేమలత, తేజశ్వి, సమేందర్, ఐ.మల్లేష్, రమేష్, అనిరుద్ పాల్గొన్నారు.

# జిల్లా అధికారులకు రాష్ట్ర హోం మంత్రి చేతుల మీదుగా అవార్డు ప్రధానం

**- అదనపు ఎస్పీ పరిపాలన ఎస్.శ్రీనివాస రావుకు అతి ఉత్కృష్ట సేవా పథకం**

**-ఎఎస్ఐ దైవశాలకు ఉత్తయ సేవా పథకం**

**-అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం 2022 సంవత్సరానికిగాను ఉత్తమ సేవా అవార్డును ప్రకటించింది ఈ అవార్డును రాష్ట్ర డిజిపి అంజని కుమార్ నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ చేతుల మీదుగా అవార్డులను అందజేయడం జరిగింది. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరు పోలీసు అధికారులకు అవార్డులను



అందజేశారు. అవార్డులు అందుకున్న అధికారులు ఎస్ శ్రీనివాస రావు(అదనపు ఎస్పీ పరిపాలన)–అతి ఉత్కృష్ట సేవా పథకం

**దైవశాల-(మహిళ ఏఎస్ఐ)-ఉత్తమ సేవా పథకం**

అవార్డులు అందుకున్న అధికారులు



ఆదిలాబాద్ జిల్లాలో చేసిన సేవలు, ఉత్తమ ప్రతిభ కనబరిచి, నిరాఢంభరమైన సేవలకు అందించినందుకుగాను ఈ అవార్డులను అందుకున్నారు. జిల్లా ఓస్పీ ఈ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.

# జగిత్యాల రూరల్ ఎస్ఐ అనిల్‌ను సర్వీస్ నుండి రిమూవ్ చేయాలి

జైనూర్, ప్రభాతవార్త :



బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన జగిత్యాల రూరల్ ఎస్ఐ అనిల్‌పై క్రిమినల్ కేసు నమోదు చేస్తూ సర్వీస్‌నుండి రిమూవ్ చేయాలని మండల కో ఆప్షన్ సభ్యుడు ఫిరోజ్ ఖాన్, సన్‌రైస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ జమీల్ డిమాండ్ చేశారు. బుధవారం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో ఆయా సంఘాల ఆద్వర్యంలో రోడ్డుపై బైఠాయించిన రాస్తారోకో కార్యాక్రమంలో నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జగిత్యాల రూరల్ ఎస్ఐ అనిల్ తన పరిధి కాకుండా జగిత్యాల్ టౌన్‌లో బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థిని పై చేసి చేసుకోవడం, అధికారం అహంకారంలో విద్యార్థిని చేయడం హేయమైన చర్య అన్నారు. ఇలాంటి వారు పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఉంటే పోలీస్ డిపార్ట్‌మెంట్‌కి మచ్చగా మారుతారని, ప్రజల నమ్మకం సైతం పోలీస్‌శాఖపై ఉడదని కావున జగిత్యాల ఎస్ఐ అనిల్‌పై కఠిన చర్యలు తీసకుఉంటూ సర్వీస్ నుండి తొలగించాలని డిమార్ చేశారు నామమాత్రానికి కేసు పెట్టి చేతులు దులుపుకుంటే సహించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సహారా బి షేక్ అబ్బూ, నాయకులు కొడప సోనేరావు, కనక గంగారాం సన్‌రైజ్ ఫౌండేషన్ డివిజన్ అధ్యక్షుము ముజాహిద్, నాయకులు మన్నన్, ముజాహిద్, నదీం, ఇంతియాజ్ ఖాన్, మహారాయ్, యోనుస్, మాజహార్, హైదర్ రహీం పాల్గొన్నారు.

# పారదర్శకమైన ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలి

**- ఆర్డీవో స్రవంతి**

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :




పారదర్శకమైన ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని నిర్మల్ నియోజకవర్గ ఓటరు జాబితా నమోదు అధికారి, ఆర్డీవో స్రవంతి అన్నారు. బుధవారం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో నిర్వహించిన అఖిలపక్ష రాజకీయ పార్టీ ప్రతినిధులు, తహసిల్దార్‌లతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఓటరు జాబితాను ఎటువంటి తప్పులు, పొరపాట్లు లేకుండా పారదర్శకంగా తయారు చేయుటకు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. ఎన్నికల కమీషన్ ద్వారా వచ్చిన జాబితాలో ఉన్నటువంటి ఆరుకంటే ఎక్కువ ఓటర్లు ఉన్న ఇంటిని తనిఖీచేసి వాటిలో ఏమైన మార్పులు ఉంటే సరిచేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో నిర్మల్ నియోజకవర్గ తహసిల్దార్‌లు, రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

# నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలి

**-ఏడీఏ మనోహర్**

**- చింతలమానేపల్లిలో రైతులకు, విత్తన డీలర్లకు అవగాహన**

చింతలమానేపల్లి , ప్రభాతవార్త :



నకిలీ విత్తనాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏడీఏ మనోహర్ అన్నారు. బుధవారం చింతలమానేపల్లి మండలంలోని రుద్రాపూర్ గ్రామంలో నకిలీ విత్తనాలు వాడితే జరిగే నష్టాలపై రైతులకు, విత్తన డీలర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులు రైతులకు మాయమాటలు చెప్పి నకిలీ విత్తనాలను అంట గట్టే అవకాశాలు ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎరువుల దుకాణ యజమానులు నాణ్యమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసే రైతులకు తప్పకుండా బిల్లు ఇవ్వాలని , దుకాణాల్లో రైతులకు కనిపించే విధంగా స్టాక్ బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. రైతులు సైతం ప్రభుత్వం అనుమతించిన విత్తన దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేసి వెంటనే రసీదులు తీసుకోవాలని అన్నారు. ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే లైసెన్సు రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులకు కావల్సిన విత్తనాలు అందుబాటులో ఉంచాలని, దళారులు ఎవరైనా గ్లైసిల్ విత్తనాలు విక్రయిస్తే వ్యవసాయశాఖ అధికారులకు గానీ, పోలీసులకు గాని సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ రామకృష్ణ, ఏఈఓ విజయ్, డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన డీఆర్‌డివో పిడి విజయలక్ష్మి

లోకేశ్వరం, ప్రభాతవార్త :



లోకేశ్వరం మండలంలోని మన్మద్, కనకాపూర్, గొడిసెర, బాగాపూర్, పంచగుడి, దర్మోరా, గ్రామాలలో బుధవారం డిఆర్‌డివో పీడి విజయలక్ష్మి ఆకస్మికంగా పర్యటించి పల్లె ప్రకృతి వనాలు, ఉపాధిహామీ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న హరితహారం కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో మొక్కలను సిద్దంగా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడివో సల్మాన్ రాజ్, ఈసీ అనీల్, ఏపీవో టీఎలు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 17న ముధోల్ మండల సర్వసభ్య సమావేశం

ముధోల్, ప్రభాతవార్త :

ముధోల్ మండల సర్వసభ్య సమావేశం ఈనెల 17వ తేదిన ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉదయం 11.30 గంటలకు ఎంపిపి ఆయేషా అఫ్రోజ్‌ఖాన్ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు మండల ఎంపిడివో సురేష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సకాలంలో పూర్తి నివేదికతో హాజరుకావాలని కోరారు.

# పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చాటిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు

**కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :**



పెద్దింటి సాయి రక్షిత్ (10 జీపీఏ)



గర్రెపెల్లి వినయ్ సాయి (9.8 జీపీఏ)



మెకార్తి శ్రీ హర్షిత (9.8 జీపీఏ)



దోమల సుజిత (9.8 జీపీఏ)



వెంగల నిత్య శ్రీ (9.8 జీపీఏ)



కోటె సాయికృష్ణ (9.8 జీపీఏ)

కాగజ్‌నగర్ పట్టణంలోని ఎల్లాగౌడ్ తోటలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు బుధవారం ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో ప్రతిభ కబనర్చినట్లు పాఠశాల కరెస్పాడెంట్ దోమల సురవర్ధన్, డైరెక్టర్ దోమల వేద ప్రవీణ్, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌లు తెలిపారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో చదువుతున్న పదో తరగతి విద్యార్థి పెద్దింటి సాయి రక్షిత్‌కు 10 జీపీఏ వచ్చినట్లు వారు తెలిపారు. 5 గురు విద్యార్థులు దోమల సుజిత, మెకార్తి శ్రీ హర్షిత, గర్రెపల్లి వినయ్ సాయి, వెంగల నిత్యశ్రీ, కోటె సాయి కృష్ణలకు 9.8 జీపీఏ సాధించారని, ఇద్దరు విద్యార్థులకు 9.7 జీపీఏ, ముగ్గురు విద్యార్థులకు 9.5 జీపీఏ, మరో ముగ్గురు విద్యార్థులకు 9.3 జీపీఏ, ఇద్దరు విద్యార్థులకు 9.2 జీపీఏ, మరో ఇద్దరు విద్యార్థులు 9.0 జీపీఏ సాధించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాడెంట్ దోమల సురవర్ధన్, డైరెక్టర్ దోమల వేద ప్రవీణ్, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌లతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు**

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. బుధవారం కాగజ్‌నగర్ మండలంలోని జంబుగ గ్రామ సమీపంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం క్వింటాల్‌కు ఏ గ్రేడ్ రకానికి రూ. 2060, సాధారణ రకానికి క్వింటాళ్లకు రూ. 2040 మద్దతు ధర అందజేస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే వరిధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు సిద్దిక్, ఎంపీపీ చీపిరిశెట్టి శంకర్, వైస్ ఎంపిపి స్వదేశ్ శర్మ, మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్ ఖాన్, ఏడీప మనోహర్, కాగజ్‌నగర్ మండల వ్యవసా యాధికారి జి.రామకృష్ణ, మార్కెట్



కమిటి డైరెక్టర్ ధర్ని రామన్న, నానాజీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మణ్, ధన్‌రాజ్, మల్లేష్, రాజన్న, తిరుపతి, రంగయ్య, గ్రామస్థులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు .

# టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందేలా చూడాలి

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**



ఇంటర్మీడియెట్‌లో టాపర్లుగా నిలిచిన జిల్లా విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందేలా చూడాలని డీఐఈఓ శ్రీధర్ సుమన్ కళాశాల ప్రిన్సిపాళ్లకు సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా మాధ్యమిక విద్య కార్యాలయంలో ప్రభుత్వ, ప్రభుత్వ రంగ జూనియర్ కళాశాలల్లో జిల్లా స్థాయిలో అత్యదిక మార్కులు సాధించిన విద్యార్థులకు నిర్వహించిన అభినందన సభలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థుల్లో 4000 మంది పరీక్షలు హాజరు కాగా 3249 మంది ఉత్తీర్ణులయ్యారని 81 శాతం ఉత్తీర్ణతతో కుమ్రం భీం జిల్లా రాష్ట్రంలోనే రెండవ స్థానంలో నిలవడం గర్వకారణమని అన్నారు. ప్రభుత్వ కళాశాలల టాపర్లుగా పలువురు విద్యార్థులను శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించి మిఠాయిలు పంపిణి చేశారు. అత్యున్నత ప్రతిభ కనబర్చిన వారిలో ఎంజేపి కళాశాల విద్యార్థిని దీపిక బిస్వాస్ (985), త్రిష(984), ఆసిఫాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థి యశశ్రీ(976), సుప్రియ(971) ప్రభుత్వ జూనియర్ కళాశాల జైనూర్ విద్యార్థి పెందూర్ రాజు (973), ప్రభుత్వ జూనియర్ కళాశాల కాగజ్‌నగర్ విద్యార్థి పవన్ కళ్యాణ్ (969) మార్కులతో అత్యున్నత మార్కులు సాధించినట్లు తెలియజేశారు. కళాశాల వారిగా జిల్లా టాపర్లుగా నిలిచిన విద్యార్థులందరికి త్వరలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తగిన పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఇంటర్‌లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులు జాతీయ మెరిట్ స్కాలర్‌షిఫ్ మరియు ఇన్‌స్పైర్ తదితర స్కాలర్ షిప్‌లు పొందవచ్చని సూచించారు .అనంతరం ఇంటర్ ఫలితాల్లో కుమ్రం భీం జిల్లాలో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యాల సిబ్బంది, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల చొరవతో అగ్ని ప్రమాద బాధితులకు అండగా దాతలు

**కౌటాల, ప్రభాతవార్త :**

ఇటీవల అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన ముత్తంపేట గ్రామానికి చెందిన బెండరే వాగు, బెండారె నాందేవ్ కుటుంబాలకు అండగా దాతలు నిలుస్తున్నారు. ఇటీవల జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్ సూచనతో కౌటాల సీఐ సాదిక్ పాషా, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌లు సహాయం చేయగా మరికొంత మంది దాతలు అండగా నిలిచారు. బుధవారం కౌటాలకు చెందిన సిద్ధార్థ హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ గ్రామీణ విత్రక్ రెండు కుటుంబాలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్ తనవంతుగా అందించారు. బియ్యం, నిత్యవసరాలు బట్టలు అందజేసేందుకు ముందుకువచ్చారు. సీఐ సాదిక్ పాషా, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి బాధిత కుటుంబాలకు అందించారు. ఆయనతో పాటు సిర్పూర్(టి)కి చెందిన హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ విత్రక్ ఖుర్షిద్ అహ్మద్ కూడా బియ్యం నిత్యావసర సరుకులు అందించారు. శీర్ష గ్రామానికి చెందిన ఎగ్గె బీరయ్య, 25 కిలోల బియ్యం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. దాతలు చేసే సహాయంతో రెండు కుటుంబాలు నిలబడితే ఎంతో మేలు చేసిన వాళ్ళు అవుతారని ఈ సందర్భంగా సీఐ సాదిక్ పాషా అన్నారు. దాతలు పెద్ద మనసుతో ముందుకు వచ్చి సాయం చేయాలని కోరారు. గ్రామస్థులందరూ తమ వంతు సాయంగా తాత్కాలికగా ఇల్లు



కట్టించేందుకు కృషిచేస్తున్నామని సర్పంచ్ ఆది శ్రీనివాస్ మాలి సంఘం రాష్ట్రక ఆర్యదర్శి ఆదే వసంత్‌రావు చెప్పగా వాళ్లను సీఐ సాదిక్ పాషా, ప్రవీణ్‌కుమార్‌లు అభినందించారు.

# కుమురంభీం ఆసిఫాబాద్ వార్త



# మొబైల్ ఫోన్ రికవరి చేసిన పోలీసులు

**సిర్పూర్ (టి), ప్రభాతవార్త :**



సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని డౌనల్ ఏరియాకు చెందిన బత్తుల చంద్రశేఖర్ కొన్ని రోజుల క్రితం సెల్ ఫోన్ పోగొట్టుకోగా బుధవారం ఎస్ఐ దీ కొండ రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు సెల్‌ఫక్షన్‌ను గుర్తించి బాధితుడికి అప్పగించారు. ఎస్ఐ మాట్లాడుతూ సెల్‌ఫోన్ పోగొట్టుకున్న బాధితులు తమ సెల్‌ఫోన్‌ల ఐఎంఈఐ నంబర్లతో గుర్తిస్తామని తెలిపారు. ప్రజలు ఎవరైనా తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వారు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి నెంబర్‌ను సంబంధిత వెబ్‌సైట్‌లో వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందుపరచాలని తెలిపారు. అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్‌ని పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. సీఈఐఆర్ అప్లికేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

# పాలిసెట్ ఉచిత కోచింగ్ సెంటర్‌ను సందర్శించిన ప్రొఫేసర్ సురేష్‌బాబు

**కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :**





కాగజ్‌నగర్ పట్టణంలోని డివిజన్ రిసోర్స్ సెంటర్ కాగజ్‌నగర్‌లో నిర్వహించబడుతున్న పాలిసెట్ ఫ్రీ కోచింగ్ సెంటర్‌ని స్కూల్ లీడర్షిప్ కోఆర్డినేటర్ ప్రొఫేసర్ సురేష్‌బాబు సందర్శించారు. ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ ఈ ఫ్రీ కోచింగ్ సెంటర్ పేద విద్యార్థులకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ విధంగా కుమ్రం భీం జిల్లా విద్యాశాఖ ఏర్పాడు చేసిన కోచింగ్ సెంటర్ రాష్ట్రంలోని మిగితా జిల్లాలో నిర్వహించడానికి ప్రేరణగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అనంతరం జిపిఏ 9 పైన సాధించిన విద్యార్థులకు ఎస్ఎస్‌సి, ఇంటర్నెట్ మెమోలులు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ కోఆర్డినేటర్ కటుకం మధుకర్, కో కన్వీనర్ మండల విద్యాశాఖ అధికారి బిక్షపతి, ప్రధానోపాధ్యాయులు చిలుకూరి సత్యనారాయణ, మామిడాల శ్రీశైలం, తోడూరు నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు మామిడాల తిరుపతయ్య, దుర్గమ్మ, రాజ్‌కమలాకర్‌రెడ్డి, కిరణ్‌లు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి

**జైనూర్, ప్రభాతవార్త :**



గ్రామీణ ప్రాంతం విద్యార్థులు ఉన్నత చదువులు రాణించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి పెందూర్ రాజుకు అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంచిగా చదువుకొని జిల్లా టాపర్‌గా నిలవడంపై అభినందించారు 973 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలవడం గర్వకారణం అని కొనియాడారు.

# పదో తరగతి ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



ఆదిలాబాద్, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం 10వ తరగతి ఫలితాలను బుధవారం 12గంటలకు విడుదల చేశారు. ఈసందర్భంగా తలమడుగు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బరంపూర్ పాఠశాలకు చెందిన మాధురి మల్లేశ్వరి 10/9.7 జీపీఏ తెచ్చుకొని మండల టాపర్‌గా నిలిచారు. బరంపూర్ పాఠశాలలో 100శాతం ఫలితాలు రాగా అదేవిధంగా కజ్జర్ల పాఠశాలలో అత్యధిక 9.5 గ్రేడ్ సాధించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అత్యధిక గ్రేడ్ 9.2 విద్యార్థులకు రావడం జరిగింది. కేజీబీవీ మొత్తం మార్కుల పర్సంటేజ్ 94శాతం, తలమడుగు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అత్యధిక జీపీ 9.0 సాధించారు. మొత్తం రిజల్ట్ పర్సంటేజీ 100శాతం తలమడుగు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాఠశాల ఉపాధ్యాయులు పదో తరగతి పరీక్షల్లో పాసైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మండల టాపర్‌గా మాధురి మల్లేశ్వరి నిలువగా ఈ విద్యార్థికి ప్రత్యేక శుభాకాంక్షలు పలువురు ప్రశంసలు కురిపించారు.

# బెహెంజి మాయావతిని విమర్శించడం తగదు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

బెహెంజి మాయావతిని విమర్శించడం తగదని బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు ఝూంబ్రే లక్ష్మీకాంత్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన భరోసా



సభకు ముఖ్యఅతిథిగా వచ్చిన బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహెంజి మాయావతి తెలంగాణ ప్రజలకు భరోసా కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆదిలాబాద్ అసెంబ్లీ అధ్యక్షురాలు మెస్రం మీన, మావల మండల కన్వీనర్ సంతోష్ పాల్గొన్నారు.

## మద్దతుదారుల ఇంటికి కమలం గుర్తు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకుల ఆదేశానుసారం బోథ్ నియోజక వర్గంలో ప్రతి బూత్‌లో కార్యకర్తలు, నాయకులు మద్దతుదారు ఇంటికి కమలం గుర్తు ఉండాలని బుధవారం తలమడుగు మండలంలోని లింగి, పాల్సి(కె), పల్సి(బి), పబ్సి(బి)తండా, దహేగాం, కోసాయి, ఉమ్రి, కప్పర్‌దేవి, డోర్లీ, తలమడుగు, రుయ్యాడి, కొతూర్ గ్రామాలలో కమలం గుర్తును వాల్ పెయింటింగ్ వేయించారు. ఈకార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్, మండల అధ్యక్షులు బోనగిరి స్వామి, ప్రధాన కార్యదర్శి ముత్యాల దేవన్న, మండల ఉపాధ్యక్షులు ధనుంజయ్, బర్ల కైలాస్, ఎస్సీ మోర్చా రవి, మడావి మాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు ఘనంగా సన్మానాలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులను బుధవారం బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర స్పెషలిస్ట్ కాడే స్వామి ఘనంగా సన్మానాలు చేపట్టారు. అదేవిధంగా జిల్లా నుంచి శాస్త్రవేత్తలను ఈకార్యక్రమానికి తీసుకొచ్చి రైతులందరికీ పంట పొలాలను ఎలా చూసుకోవాలి, విత్తనాలను మందులను ఎలా పిచ్చుక చేయాలి అనే పద్ధతిని శాస్త్రవేత్తలు జిల్లా వ్యవసాయాధికారులు, మండల వ్యవసాయాధికారి మహేందర్ అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి వచ్చిన రైతులను శాస్త్రవేత్తలను కళాకారులు రైతుల పాటలు పాడి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ నేతల గంగన్న, మండల వ్యవసాయాధికారి మహేందర్, జిల్లా వ్యవసాయ శాస్త్రవేత్తలు, కళాకారులు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్మన్‌కు ఆదివాసీల ఆత్మీయ సన్మానం

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని కుమ్మరి కుంట గ్రామంలో బుధవారం ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్‌కి ఆదివాసులంతా కలిసి ఆత్మీయ సన్మానం చేశారు. గ్రామానికి వచ్చిన చైర్మన్‌కు డోలు వాయిద్యాలతో హారతులతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఉన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం తమ గ్రామానికి తొలుకొని వెళ్లి గ్రామ పటేల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో ఉన్న సమస్యలను గ్రామస్తులు వివరించారు. ఈకార్యక్రమంలో జీవ విద్య మేనేజ్‌మెంట్ జిల్లా కమిటీ సభ్యులు మర్సుకోల తిరుపతి పాల్గొన్నారు.

## పదిలో సత్తా చాటిన విద్యార్థి

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని ఆయా గ్రామాలలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతో పాటు మండలంలోని పిప్పర్‌వాడ అభ్యుదయ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి పబ్లిక్ పరీక్షలో 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు జైనథ్ మండల విద్యాధికారి రాచర్ల నారాయణ తెలిపారు. జైనథ్ మండలంలోని గిమ్మ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన బి. చరణ్, కార్తీక్‌రెడ్డి 9.8 గ్రేడ్ సాధించారు. జైనథ్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన బోయర్ సాక్షి 9.7 గ్రేడ్ జైనథ్ కేజీబీవీ పాఠశాలకు సంబంధించిన బి. సాన్విక, రుచిత 9.8 గ్రేడ్ మార్కులు సాధించారు. దీంతో పాటు జైనథ్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన కార్తీక్ రెడ్డి 9 గ్రేడ్ మార్కులు సాధించారు. వీరిని ఆయా పాఠశాలల ప్రభుత్వ ఉపాధ్యాయులు అభినందించారు.

## 11న రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీత లక్ష్మారెడ్డి పర్యటన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి గురువారం పెద్దపల్లి జిల్లాలో పర్యటిస్తారని అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. మే 11న గురువారం మధ్యాహ్నం ఒంటి గంటకు కాళేశ్వరం నుంచి బయలుదేరి రెండు గంటలకు పెద్దపల్లి చేరుకుంటారని, రెండు గంటల నుంచి మూడు గంటల వరకు భోజన విరామం అనంతరం సాయంత్రం 3గంటల నుంచి 5గంటల వరకు సఖీ సెంటర్, మహిళా అబివృద్ధి, శిశు సంక్షేమ సంస్థలను సందర్శించనున్నారని అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ తెలిపారు.

# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని బాలాపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ జక్కుల వినోద్ బుధవారం కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించారు. జక్కుల వినోద్ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జైనథ్ పీహెచ్‌సీ డాక్టర్ నయనతా, సూపర్‌వైజర్ వేణు గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడ మైదానాన్ని పరిశీలించిన ఎంపీపీ

ఉట్నూర్, ప్రభాతవార్త:



పట్టణంలో సీఎం కప్ క్రీడ పోటీలు నిర్వహించే మైదానాన్ని ఉట్నూర్ ఎంపీపీ పంద్రా జై వంతరావు, ఎస్సై, ఎంపీఓ మహేష్ తదితరులు పరిశీలించారు. అంతకు ముందు ఎంపీపీ కార్యాలయంలో బుధవారం మండల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. 15 నుంచి 17 వరకు క్రీడలు నిర్వహిస్తామని, 15-36 సంవత్సరాలలోపు వారు క్రీడల్లో పాల్గొనవచ్చున్నారు. మే 12 లోపు ఆసక్తి గలవారు పంచాయతీ కార్యదర్శులకు పేర్లు ఇవ్వాలని ఎంపీపీ జైవంతరావు కోరారు.

## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే దంపతులు

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు పోశాన్న కుమారుడి వివాహ వేడుకకు ఎమ్మెల్యే దంపతులు హాజరయ్యారు. ఈసందర్భంగా నూతన వధూవరులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. వారి వెంట ఉట్నూర్ మండల ఎంపీపీ పంద్రా జైవంతరావు, వైసీపీ బాలాజీ, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థిని

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని ఎంప్లాయిస్ కాలనీకి చెందిన తమ్మల గంగన్న-పోసాని దంపతుల కూతురు బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో జిల్లా స్థాయిలో సత్తా చాటింది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సెంట్ జోసెఫ్ కాన్వెంట్ పాఠశాలలో చదువుతున్న తమ్మల శ్లోక 10 జీపీతో జిల్లా టాప్ ర్యాంకు సాధించింది. దీంతో తల్లిదండ్రులు, కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థిని అభినందించారు.

# గంభీరావుపేట మండలంలో 94 శాతం ఉత్తీర్ణత

**- నూటికి నూరు శాతంతో కొత్తపల్లి జిల్లా పరిషత్ ప్రభంజనం**

**- పది జీపీఏతో సుప్రియ మండలంలో మొదటిస్థానం**

*గంభీరావు పేట, ప్రభాతవార్త :*

రాష్ట్రవ్యాప్తంగా బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో గంభీరావుపేట మండలంలో 94 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన 532 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా అందులో 507 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండల పరిధిలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూటికి నూరు శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించారు. కొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థి సుప్రియ 10 జీపీఏతో మండలంలోనే మొదటిస్థానం సాధించారు. ఇదే పాఠశాలకు చెందిన షేక్ నస్మిన్ షేక్ సాదియా దొంతుల భానుతేజ 9.7 జీపీఏ సాధించారు. అదేవిధంగా 20 మంది విద్యార్థులు 9 జీపీఏ సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధా యయులు సుధాకర్ విద్యార్థులను అభినందించారు. దమ్మన్నపేట



ఆదర్శ మోడల్ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎన్.శ్రీనిత 9.8 జీపీఏ సాధించారు. నర్మాల సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన 73 మంది విద్యార్థులకు 72 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. అందులో జి.రుతిక, కె.అశ్విత, బి.సాయి చరణ్య, కె.టీనా, రుచిత, ఎస్.అశ్విత, విద్యార్థినులు 9.7 జీపీఏ సాధించారు. అత్యధిక జీపీఏ సాధించిన ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# లబ్ధిదారుల ఇంటికే కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*



మండలంలో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, రెవెన్యూ అధికారులతో కలిసి నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి తమ స్వహస్తాలతో చెక్కుతో పాటు చీరను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ జనగామ శరత్‌రావు మాట్లాడుతూ తొమ్మిది గ్రామాల్లో పదహారు చెక్కులను పంపిణీ చేశామని ఇందులో కల్యాణలక్ష్మి 14 చెక్కులు, షాదిముబారక్ 2 చెక్కులతో పాటు ఆడబిడ్డకు కానుకగా చీరను పంపిణీ చేసినట్లుగా తెలిపారు. చీకోడ్, గూడెం, మోర్రాయిపల్లె, ముస్తాబాద్, నామాపూర్, పోతుగల్, తెర్లుమద్ది, తుర్కపల్లి, గ్రామాల లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కేసీఆర్, కేటీఆర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని జీర్ణించుకోలేకనే కాంగ్రెస్ విమర్శలు

**- బిఆర్ఎస్ నాయకులు**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



రామగుండంలో ఎమ్మెల్యే కోరుకంటి చేపడుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేకనే కాంగ్రెస్ నాయకులు కళ్ళు చూడలేని వారిగా విమర్శలు చేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు తోడేటి శంకర్ గౌడ్, నారాయణ దాస్ మారుతి అన్నారు. బుధవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో ఈ ప్రాంతంలో అధికారంలో ఉన్న నాయకులు ఏమీ అభివృద్ధి చేయకపోగా, ఇప్పుడు శరవేగంగా అభివృద్ధి దూసుకుపోతుండటంతో కాంగ్రెస్, బిజెపి నాయకులకు ఓర్వలేకపోతున్నారని, రామగుండం ఇండస్ట్రియల్, ఐటి పార్కు ఏర్పాటు ఖాయమని, మరో రెండు నెలల్లో తానే వచ్చి ప్రారంభిస్తానని మంత్రి కెటిఆర్ కూడా బహిరంగ సభ సందర్భంగా తెలిపారని అన్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు ఈ ప్రాంతంలో చేసింది ఏమీలేదని, కేవలం ప్రజలను మభ్య పెట్టేందుకు ఇలాంటి విమర్శలు దిగుతున్నారని, ప్రజలు దీన్ని గమనిస్తున్నారని, తగిన బుద్ధి చెబుతారని అన్నారు. సమావేశంలో చల్లగురుగుల మొగిలి, గుంపుల ఓదెలు యాదవ్, నూతి తిరుపతి, మెతుకు దేవరాజ్, దాసరి ఎల్లయ్య, ఎం.ఎ.హమీద్ తదితరులున్నారు.

# శ్రీకృష్ణుని రూపంలో ఎన్టీఆర్ విగ్రహం పెడితే విగ్రహం ధ్వంసం చేస్తాం

**- యాదవ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు బండి దేవేందర్ యాదవ్**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



ఖమ్మం జిల్లా కేంద్రంలో లకారం చెరువు వద్ద శ్రీకృష్ణుడి రూపంలో ఎన్టీఆర్ విగ్రహం పెట్టడం అంటే యాదవుల మనోభావాలను దెబ్బ తీయటమేనని యాదవ చైతన్య వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్‌కు కృష్ణుడి రూపం పెట్టడం లాంటి వికృత చేష్టలో మాను కోకుంటే ఛలో ఖమ్మం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

## పదిలో సత్తా చాటిని మోడల్ పాఠశాల విద్యార్థులు

*కోనరావుపేట,ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కోనరావుపేట మండలం మోడల్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు.బుధవారం పరీక్షల ఫలితాల్లో పాఠశాలకు చెందిన పిట్టల సాయిఖీలా 9.8, జింక కావేరి 9.5 మార్కులు సాధించి ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపాల్ సాగర్ తెలిపారు. ఈ పదో తరగతి పరీక్షలకు 99 హాజరు కాగా, 89 మంది విద్యార్థులు ఉత్తీర్ణీలు అయ్యారు. ఈ పరీక్షల్లో 90 శాతం ఉత్తీర్ణ శాతం సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించి, మోడల్ పాఠశాలను ప్రఖ్యాతి తీసుకవచ్చినందుకు విద్యార్థులను ప్రిన్సిపాల్ సాగర్‌తో పాటు ఆధ్యాపకులు అభినందించారు.

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

*ప్రభాతవార్త, ఇల్లందకుంట:*

బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో ఇల్లందకుంట మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని మొత్తం 9 ప్రభుత్వ పాఠశాలల నుండి 61 బాలురు, 89 బాలికలు మొత్తం 150 మంది పరీక్షకు హాజరు కాగా వీరిలో 53 మంది బాలురు, 81 మంది బాలికలు మొత్తం 134 మంది ఉత్తీర్ణత సాధించారని, మొత్తం ప్రభుత్వ పాఠశాలల ఉత్తీర్ణత 89 శాతం రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ ఫలితాల ఆధారంగా వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసి మరిన్ని ఉత్తమ ఫలితాలకు కృషి చేస్తామన్నారు.

## చీఫ్ మినిష్టర్ కప్ 2023 క్రీడా పోటీల నిర్వహణ

*ప్రభాతవార్త, ఇల్లందకుంట:*

ఇల్లందకుంట మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి సరిగొమ్ముల పావని అధ్యక్షతన బుధవారం చీఫ్ మినిష్టర్ కప్ 2023 క్రీడా పోటీల నిర్వహణపై మండల స్థాయి క్రీడా నిర్వహణ కమిటి సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రన్నింగ్ 200మీ, 400మీ మరియు కోకో, వాలీబాల్, కబడ్డీ క్రీడలలో ఆసక్తి గల 15 నుండి 36 సంవత్సరాల మధ్య వయసు కలిగిన క్రీడాకారులు వారి వారి టీం పేర్లు, తమ వివరాలను ఎంపిడీవో కార్యాలయంలో ప్రత్యక్షంగా గాని లేదా రాజు (8008963349), అంజయ్య (9492448182) నెంబర్లకు ఫోన్ చేసి ఈనెల 14వ తేదీ మధ్యాహ్నం 2 గంటల లోపు తెలుప వలసినదిగా కోరుతున్నారు. క్రీడా పోటీలను ఈనెల 15 నుండి 17వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ టి.మాధవి, ఇన్ చార్జ్ ఎంపిడీవో వెంకటేశ్వర్లు, ఎమ్ఈవో, ఎస్ఐ, పీఈటీలు పాల్గొన్నారు.

## వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

*కోనరావుపేట,ప్రభాతవార్త*



వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని మండల వీవోఏల సంఘం డిమాండ్ చేసింది. బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలో వీవోఏలు నిరవధిక మెరుపు సమ్మె చెపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా చాలిచాలనీ జీతాలతో పబ్బం గడుపుతున్నామని, పలుమార్లు తమ న్యాయమైనా సమస్యలను పరిష్కారించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లతున్నామన్నారు. కనీస గౌరవ వేతనంగా రూ.26 వేలు పెంచాలని డిమాండ్ చేశారు. మహిళ సంఘాలను బలోపేతం చేయడంతో పాటు మహిళలను అన్ని రంగాల్లో ముందు ఉండేందుకు ముఖ్య పాత్ర పోషిస్తున్నా తాము మాత్రం అన్ని విధాలుగా వెనుకబడి ఉన్నామన్నారు. తమకు రూ. 10 లక్ష సాధారణ బీమాతో పాటు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామ సంఘం గ్రేడింగ్‌కు సబంధం లేకుండా ప్రతి నెల వీవోఏల వ్యక్తి గత బ్యాంక్ ఖాతాలో జమా చేయాలన్నారు. తమ న్యాయమైనా డిమాండ్లను సానుకులంగా పరిష్కరించి, ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకోవాలన్నారు. ఈ సమ్మెల్లో అన్ని గ్రామాల వీవోఏలు పాల్గొన్నారు.

## డంపర్ టైర్లను వెంటనే మార్చండి

**- టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్**

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఓసిపి 3 డంపర్ టైర్లను వెంటనే మార్చాలని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ యాజమాన్యాన్ని విజ్ఞప్తి చేశారు. బుధవారం ఓసిపి 3ని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ సందర్శించి, కార్మికుల నుంచి సమస్యలను తెలుసుకున్నారు. ఓసిపి 3లోని డంపర్ల జెకె టైర్లు గత మూడు నెలల్లోనే 19 టైర్లు పేలిపోయాయని, దీని వల్ల కార్మికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, వెంటనే నాణ్యత లేని టైర్లను మార్చి వేరే నాణ్యమైన టైర్లను అమర్చేలా కృషి చేయాలని ఈ సందర్భంగా కార్మికులు తమ సమస్యను ఐలి శ్రీనివాస్ దృష్టికి తీసుకుపోయారు. దీనిపై ఆయన స్పందించి, జిఎంతో మాట్లాడుతూ వెంటనే టైర్లను ఛేంజ్ చేయాలని, నాలుగు వేల గంటలు నడవాలని తీసుకు వచ్చిన టెర్లు రెండు వేల గంటలు దాటిన తరువాతనే పేలిపోవడం వలన కార్మికుల భద్రత ప్రమాదంలో పడిందని, నాణ్యమైన టైర్లు తీసుకొచ్చే వరకు 1500 గంటల లోపు మాత్రమే ఈ టైర్లు వాడి మార్చాలని కోరారు. ఓసిపి 3 గనిలో కొన్ని సమస్యల పట్ల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఇప్పటికీ అన్ని సెక్షన్లలో కూలర్లు కూడా ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమని, వెంటనే కూలర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట టిబిజికెఎస్ ప్రాజెక్ట్ కార్యదర్శి కొంగర రవీందర్, బొద్దుల నర్సయ్య, మామిడి తిరుపతి, ఉపేందర్, నరేష్, సమ్మయ్య తదితరులున్నారు.

## 10వ తరగతి ఫలితాల్లో 92 % ఉత్తీర్ణత

*నెల్లికుదురు, మే 10, ప్రభాతవార్త*

ప్రభుత్వం ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో మండల వ్యాప్తంగా ఉన్న 9 ఉన్నత పాఠశాల్లో కలిపి సంయుక్తంగా 92 % ఉత్తీర్ణత సాధించినట్లు స్థానిక ఎంఈఓ గుగులోతు రామునాయక్ తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ సంబందిత పాఠశాలల ఫలితాలు ఇలా ఉన్నాయి....మండలంలోని 9 పాఠశాలల నుండి 377మంది విద్యార్థులు పరిక్షలకు హాజరుకాగ 349మంది ఉత్తీర్ణత సాధించడంతో 92 % ఉత్తీర్ణత నమోదైందన్నారు. అదే విదంగా మండలంలోని అలేరు ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్థిని సిఎచ్ సాత్విక 10/10 జిపిఏ సాధించినట్లు తెలిపారు.

# బెల్లంపల్లిలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు

## -కేటీఆర్ ప్రకటన హాస్యస్పదం

బెల్లంపల్లి, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రాన్ని పాలస్తున్న టిఆర్ఎస్ పార్టీ బెల్లంపల్లి పట్టణ అభివృద్ధికి ఇప్పటి వరకు చేసింది ఏమీ లేదని గతలంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను తాము చేసినట్టు మంత్రి కేటిఆర్ గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. బుధవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మత్త మారి సూరిబాబు, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గెల్లి జయరాం యాదవ్‌లు మాట్లాడుతూ రాష్ట్ర పురపాలక, ఐటీశాఖ మంత్రి కేటిఆర్ బెల్లంపల్లిలో జరిగిన సభలో కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. బెల్లంపల్లిలో ప్రజలు త్రాగునీటి సమస్యతో అల్లాడుతున్నారు. 18కోట్లతో బెల్లంపల్లి, ఎల్లంపల్లి రక్షిత త్రాగు నీటి పథకాన్ని తీసుకురాగా ఆ పథకాన్ని బీఆర్ఎస్



ప్రభుత్వం పథకాన్ని బంద్ చేసిందన్నారు. గోదావరి త్రాగునీటిని బెల్లంపల్లి ప్రజలకు దూరం చేసిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. నాటి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయంలో బెల్లంపల్లి పట్టణం అభివృద్ధి చెందిందన్నారు. నాడుకాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని తాము చేసినట్లు కేటిఆర్ గొప్పలు చెప్పడం చెప్పడం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇవ్వకుంటే కేటిఆర్ ఎక్కడ ఉండేవారో ప్రజలకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో హోదాలను, వయస్సును గౌరవించాల్సిన కేటిఆర్ అహంతో 55 ఏళ్ళల్లో కాంగ్రెస్ ఏమీ చేయలేదని పేర్కొనడం గర్హనీ యమన్నారు. 2017లో కేటిఆర్ బెల్లంపల్లిలో డబుల్ బెడ్‌రూం ఇళ్ళ పనులను ప్రారంభించినా నేటికి ఆరు సంవత్సరాలు గడిచినా అవి ఎందుకు పూర్తి కాలేదో సమాధానం చెప్పాలన్నారు. బెల్లం పల్లిలో ఎమ్మెల్యేతో సహా ఆయన అనుచరులు భూకబ్జాలు పెరిగిపోయాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పై ఎమ్మెల్యే అవాకులు, చెవాకులు మాట్లాడడం సరైంది కాదన్నారు. బెల్లంపల్లి పట్టణాన్ని దమ్ముంటే కేటిఆర్ సిరిసిల్ల తరహాలో అభివృద్ధి పర్చాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ పై కేటిఆర్, ఎమ్మెల్యే విమర్శలు మానుకోవాలని వారు హితవు పలికారు, ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మల్లారపు చిన్నరాజం, ఎండి అఫ్జల్, బైరి శ్రీనివాస్, బర్రె మధునయ్య, ఎండి ఒజియార్, మత్తనూరి శ్రీనివాస్, బండి రాము తదితరులు పాల్గొన్నారు.

# లక్కీ డిప్ పేరుతో పేదలను మళ్లీ మోసం చేసిన ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



లక్కీ డిప్ పేరుతో పేదలను ఎమ్మెల్యే జోగురామన్న మళ్లీ మోసం చేశారని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 9న తేదీన ఆదిలాబాద్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లక్కీ డిప్ పద్ధతిలో ఎంపిక చేయడం జరిగింది కానీ లక్కీ డిప్‌ల పేర్లు వేసిన వాళ్లలో పేదలు ఎవరూ లేరు బీఆర్ఎస్ నాయకుల బంధువులు ప్రభుత్వ ఉద్యోగులు ఇన్కమ్ టాక్స్ కడుతున్న వారు ఉన్నారు. దాదాపు పదివేల మంది పేదలు అర్జీ చేసుకున్నారు వారందరి అన్యాయం జరిగిందని పేదలకు కాకుండా ఇతరులకు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో పట్టణ నాయకులు లాలా మున్న, దయాకర్, విఠల్, ముకుంద్, సూర్య కిరణ్, రాజేష్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

ఉట్నూర్,ప్రభాతవార్త:



దంతన్‌పల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సూరం లచ్చన్న గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈవిషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి లచ్చన్న భార్య కొడుకులను పరామర్శించి వారికి ఓదార్చి ధైర్యంగా ఉండాలని చెప్పి వారికి ఆర్థికంగా తనవంతు సహాయాన్ని అందించారు. ఖానాపూర్ నియోజక వర్గ శాసన సభ్యురాలు అజ్మీర రేఖ శ్యామ్ నాయక్ వీరితో పాటు ఆ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా నాయకులు దాసండ్ల ప్రభాకర్, ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, వైస్ ఎంపీపీ దవులే బాలాజీ మండల అధ్యక్షులు కందుకూరి రమేశ్, మాజీ మండల అధ్యక్షులు మునీర్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అహేమద్ అజిమోద్దీ, గ్రామ అధ్యక్షులు సులేమాన్ యాపై, డోల్కలా యేసు, లక్ష్మరెడ్డి, సందీప్‌రెడ్డి, అజ్మీరా సురేష్, పారుక్ పాల్గొన్నారు.

# విద్యార్థులు తొందర పాటు నిర్ణయాలు తీసుకోవద్దు

ఉట్నూర్, ప్రభాతవార్త:





పరీక్ష ఫలితాలు వెలు వడుతున్న సమయంలో విద్యార్థులు తొందర పాటు నిర్ణయాలు తీసుకోవద్దని ఉట్నూర్ మండల ఎంపీపీ పంద్ర జైవంత్ రావు, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు ధరణిరాజేశ్ కోరారు. ఇంటర్ టెన్త్ పరీక్ష ఫలితాల నేపథ్యంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. పరీక్షలు కేవలం మనిషి మేదస్సుకు తప్ప జీవితానికి కాదని స్పష్టం చేశారు. తక్కువ మార్కులు వచ్చాయని ఫేయిల్ అయ్యానని, బాధతో విద్యార్థులు తొందర పాటు నిర్ణయాలు తీసుకోవద్దన్నారు. ఫెయిల్ అయిన సప్లమెంటరీ ఎగ్జామ్ రాసుకోవచ్చు రాసుకొని పాస్ అయ్యే చాన్స్ ఉంటుందని విద్యార్థులకు చెప్పారు.

# క్రీడలతో మానసికోల్లాసం

## -ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు

నేరడిగొండ, ప్రభాతవార్త:



క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరకంగా ధృడంగా ఉండటానికి దోహదపడుతాయని ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు అన్నారు. మండల కేంద్రంలో ఎన్‌పీఎల్ (నేరడిగొండ ప్రీమియర్ లీగ్) ద్వారా నిర్వహించే క్రికెటట్ పోటీలకు ఎంపీ సోయం బాపురావు ముఖ్య అతిథిగా హాజరై పోటీలను బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వలన సమైక్య భావం, స్నేహభావం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, మండల వాసులు గత నాలుగు సంవత్సరాలుగా క్రికెట్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు తమదైన శైలిలో ఆటలాడి జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ అనిల్ జాదవ్, తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్, కాంగ్రెస్ నాయకుడు ఆడే గజేందర్, మండల నాయకులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# 3కోట్ల20లక్షలతో అభివృద్ధి పనులు

## - ఎమ్మెల్యే జోగురామన్న

జైనథ్, ప్రభాతవార్త:



గత తొమ్మిదేండ్ల కాలంలో దాదాపు ఐదువేల కోట్ల రూపాయల వ్యయంతో నియోజక వర్గాన్ని అభ్యున్నతి పథంలో నడుపుతున్నామని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. బుధవారం కాప్రి ఉమ్రి మధ్య బ్రిడ్జి 3కోట్ల 20లక్షలతో గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే జోగురామన్న భూమి పూజ చేశారు. మరిన్ని బ్రిడ్జిల నిర్మాణలు 46కోట్లతో పనులను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్‌రెడ్డి, నాయకులు రామ్‌రెడ్డి, బేల మండల ఎంపీపీ జడ్పీటీసీ పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌ను అభ్యున్నతి పథంలో నడుపుతున్నాం

## - ఎమ్మెల్యే జోగురామన్న
## - పలు అభివృద్ధి పనులకు భూమి పూజ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఆదిలాబాద్ అభివృద్ధిని గత ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయని, తెలంగాణ ఏర్పడిన తొమ్మిదేండ్ల కాలంలో వేల కోట్ల రూపాయల వ్యయంతో ఆదిలాబాద్‌ను అభ్యున్నతి పథంలో నడుపుతున్నామని ఎమ్మెల్యే జోగురామన్న స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో రెండు కోట్ల ఇరువై లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌజ్ నిర్మాణానికి బుధవారం మున్సిపల్



చైర్మన్ జోగు ప్రేమేందర్‌తో కలిసి ఆయన భూమి పూజ చేశారు. ముందుగా ఆర్అండ్‌బీ అధికారులు, స్థానిక నేతలు ఎమ్మెల్యేకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి గెస్ట్ హౌస్ నిర్మాణానికి భూమి పూజ జరిపారు. ఈమేరకు ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ ప్రజల ఇక్కట్లను దూరం చేసేందుకు కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపడు తున్నామన్నారు. బంగారుగూడ, అనుకుంట తదితర మార్గాల్లో గతంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారని గుర్తు చేశారు. త్వరలోనే యాబై అయిదు కోట్ల రూపాయలతో నిర్మించనున్న కలెక్టరేట్ నిర్మాణానికి భూమి పూజ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, రాంకుమార్ పాల్గొన్నారు.

# వయోవృద్ధుల ఫిర్యాదుల కొరకు వెబ్ పోర్టల్ ఏర్పాటు జిల్లా కలెక్టర్

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

నిరాధరణకు గురైన వయోవృద్ధుల పోషణ విషయంలో ఫిర్యాదు చేసేందుకు వెబ్ సైటును ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చాంబర్‌లో వయోవృద్ధుల పోషణ వెబ్‌సైట్ సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమ కోసం నిరాధరణకు గురైన, పోషణ విషయమై ఫిర్యాదు చేసేందుకు వెబ్‌సైట్‌ను ప్రారంభించడం జరిగిందని, ఈ వెబ్‌సైట్ ద్వారా వయోవృద్ధులకు మేలు జరుగుతుందని, ఇతర ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, వయోవృద్ధులు, తల్లిదండ్రులు వారి పోషణ సమస్యల పరిష్కారం కోసం ఈ వెబ్‌సైట్‌ను ఉపయోగించుకోవాలని తెలిపారు. వ్రాతపూర్వకంగా జిల్లా కలెక్టర్,



ఆర్.డి.ఓలకు ఫిర్యాదు చేయవచ్చని, నమోదు అయిన ఫిర్యాదులు ఈ మోడలింగ్ సిస్టమ్ ద్వారా పర్యవేక్షించి సత్వర న్యాయం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ అధికారి, కె.చిన్నయ్య, సి.డి.పి.ఓ హేమసత్య, ఎసన.ఆర్.ఓ పర్ణాన రజిత, శ్యామ, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు మొండయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.